# తెలుగు పేపర్-1

(ప్రథమ భాష)

**సమయం : గం॥ 2.45 ని॥** **మార్కులు: 50**

---

**సూచనలు : 1. ప్రశ్నా పత్రంలో మూడు సెక్షన్‌లు ఉంటాయి.**

**2. ప్రశ్నాపత్రము చదువుకోవడానికి 15 ని॥లు జవాబులు రాయడానికి గం॥2.30 ని॥లు సమయం ఉంటుంది.**

**3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే వ్రాయాలి.**

**4. సమాధానాలు స్పష్టంగా గుండ్రంగా వ్రాయాలి.**

---

## సెక్షన్-1

**I. అవగాహన - ప్రతిస్పందన** **16 మా**

**అ) ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం వ్రాయండి.** **1×4=4 మా**

1. శివరాజంతట మేల్మొసుంగు దెరలో స్నిగ్ధాంబుద చ్ఛాయలో
నవసౌధామినిఁ బోలు నాయవన కాంతారత్నమున్ భక్తిగౌ
రవములు వాఱఁగ జూచి పల్కె వనితారత్నంబు లీభవ్యహైం
దవ భూజంగమ పుణ్యదేవతలు, మాతా! తప్పు సైరింపు మీ"!

(లేదా)

చిక్కనిపాలపై మిసిమి చెందిన మీఁగడ పంచదార తో
మెక్కిన భంగి నీవిమల మేచక రూప సుధారసంబు నా
మక్కువ పళ్ళెరంబున సమాహిత దాస్యమనేటి దోయిటన్
దక్కె నటంచు జుఱ్ఱెదను దాశరథీ కరుణాపయోనిధీ

**ఆ) ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి, భావాన్ని వ్రాయండి.**

**1×4=4మా**

2. సురుచిర తారకా కుసుమ .............................
..........................................................
..........................................................
.................................. పశ్చిమదిక్తటంబునన్

(లేదా)

అనవుడు నల్లన నవ్వి ..................................
..........................................................
..........................................................
..................................... యభీప్సితాన్నముల్

ఇ. క్రింది పరిచిత గద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 4×1=4 మా

క్రీస్తుపూర్వం 5వ శతాబ్దిలో గౌతమబుద్ధుడు ధాన్యకటకాన్ని సందర్శించాడు. సిద్ధార్థుని పవిత్ర పాద స్పర్శతో ధాన్యకటకం పునీతమైందని బౌద్ధులు విశ్వసిస్తారు. ఈ విషయాన్ని బౌద్ధమత గ్రంథాలు తెలియజేస్తున్నాయి. ఇటీవల 2006 సం॥లో ప్రపంచ బౌద్ధమత గురువు దలైలామా అమరావతిలో కాలచక్ర మహా సమ్మేళనం నిర్వహించాడు దేశ విదేశాల నుండి అనేకమంది బౌద్ధ భిక్షువులు, ఉపాసకులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

3. ధాన్యకటకాన్ని ఎవరు ఎప్పుడు దర్శించారు?
4. ధాన్యకటకాన్ని బౌద్ధులు ఎలా విశ్వసిసక్తారు?
5. కాలచక్ర మహాసమ్మేళనం ఎక్కడ జరిగింది?
6. పై పేరా చదివి ఒక ప్రశ్న తయారు చేయండి?

ఈ. క్రింది పరిచిత పద్యాన్ని చదివి ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 4×1=4 మా

వఱదైన చేనుదున్నకు
కరవైనను బంధుజనులకడకేఁ గకుమీ
పరులకు మర్మముసెప్పకు
పిఱికికి దళవాయితము బెట్టకు సుమతీ!

7. ఎటువంటి చేను దున్నరాదు?
8. ఎవరికి మర్మము చెప్పరాదు?
9. ఎవరికి దళవాయి తనము ఇవ్వరాదు?
10. పై పద్యము ఏ శతకము నుండి తీసుకోబడినది?

## సెక్షన్-2

**II. వ్యక్తీకరణ - సృజనాత్మకత 22 మా**

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి. 7×2=14మా**

11. రామభద్ర కవి కల్పనా చాతుర్యం కనిపించే 'ప్రబంధం' అనుసాహితీ ప్రక్రియను వివరించండి?
12. 'కష్టం ఒకరిది, ఫలితం మరొకరిది' అనుటలో భీమన్నగారి ఉద్దేశాన్ని తెల్పండి?
13. చంద్రోదయ వర్ణనను అత్యంత శోభాయమానంగా వర్ణించిన వెన్నెల పాఠ్యాంశ రచయితను గూర్చి తెలియజేయండి?
14. ఉన్నవారిలో నిజంగా ధన్యుడెవరో మీ పాఠ్యాంశం ఆధారంగా తెల్పండి?

15. 'పల్లెల కన్నీళ్ళు పెడుతున్నాయి' అనుటలో కవి ఔచిత్యాన్ని వివరింపుము?

16. ధనగోపాల్ ముఖర్జీ గారి దృష్టిలో సాగిన చిత్రగ్రీవ చదువును మీ సొంత మాటల్లో వ్రాయండి?

17. 'ప్రతివాళ్ళు ప్రశ్నించారు చరిత్ర సాగిన క్రమాన్ని' అని స్త్రీల గురించి రచయిత్రులు ఎందు పేర్కొన్నారు. మీ సొంతమాటల్లో వ్రాయండి?

**క్రింది ప్రశ్నలకు పది లేదా పన్నెండు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి. 2×4=8 మా**

18. రాత్రియనే తలపు రానీయక తమస్సు (చీకటి) అనుపేరు వినసీయక ఆనందతరంగంలా విస్తరించిన 'వెన్నెల' విజృంభణను మీ సొంతమాటల్లో వ్రాయండి.

(లేదా)

మంత్రాలతో చింతకాయలు రాలవు అనిన వాక్యాన్ని సమర్థిస్తూ మీ అభిప్రాయాన్ని వ్రాయండి?

19. అమరావతి నందలి శిల్ప సంపదను సాంస్కృతిక వైభవాన్ని మీ సొంతమాటల్లో వివరించండి?

(లేదా)

'మహిళావరణం' పుస్తక రూపకల్పనలో రచయిత్రులు పొందిన అనుభవాలను, పడినశ్రమను మీ సొంత మాటల్లో తెల్పండి?

## సెక్షన్-3

**III. భాషాంశాలు : (పదజాలం, వ్యాకరణాంశాలు) 12 మా**

20. "మిక్కుటంబుగ, గాటుక గ్రుక్కినట్టి
కరవటంబున జగదండ ఖండమమరె" – ఈ పాదము నందు గల అలంకారమును గుర్తించి లక్షణం వ్రాయండి) **1×2=2 మా**

21. క్రింది పద్యపాదాలలో ఒకదానిని గణ విభజన చేసి లక్ష్యలక్షణ సమన్వయం చేయండి. **1×4=4 మా**

"తన చూపంబుధి మీద జూచి శ్రవణ ద్వంద్వంబు రిక్కించివం"

(లేదా)

"యవన పుణ్యాంగనామణి వగుదుగాక"

**క్రింది సూచించిన విధము జవాబులు వ్రాయండి. 12×1/2=6 మా**

22. విద్యార్థులు <u>'అహరహం'</u> కష్టించితే గాని మంచి ఫలితాలు సాధించలేరు (గీతగీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి)

అ) ప్రతిదినము ఆ) ఒక్కరోజు ఇ) అధికంగా

23. <u>అన్నృతములు</u> పలుకుట కంటే మౌనముగా ఉండుట ఉత్తమము. (గీతగీసిన పదానికి అర్థం వ్రాయండి)

24. విద్య మానవులకు మూడవ <u>నేత్రం</u> వంటిది. (గీతగీసిన పదమునకు పర్యాయపదాలు వ్రాయండి)

25. వెన్నెల చీకటిని తొలగించగా చంద్ర జోత్స్న మనస్సుకు ఆనందం కల్గజేస్తుంది. (పర్యాయపదాలుగా గల పదాన్ని వ్రాయండి)

26. గరుత్మంతుడు <u>అమృతము</u>ను తెచ్చి తన తల్లి దాస్యమును రూపుమాపాడు. (గీతగీసిన పదానికి నానార్ధాలు వ్రాయుము)

27. <u>'చిత్రగ్రీవం'</u> ఎరగడం అనే మహత్తర ఘట్టానికి చేరుకొంది (గీతగీసిన పదానికి వుత్పత్త్యార్థం వ్రాయండి)

28. <u>సంస్కరణోద్యమ</u> రథ చక్రాల క్రింద ఎందరో స్త్రీలు నలిగిపోయారు. (గీతగీసిన పదాన్ని విడదీసి వ్రాయండి)

29. <u>విద్యాలయం</u> మన పవిత్ర <u>దేవాలయం</u>. (గీతగీసిన పదాలలో గల సంధిని తెల్పండి)

30. నేడు <u>పంక్తి</u> భోజనాల ఆచారం సమసిపోతుంది. (గీతగీసిన పదానికి వికృతి రూపం గుర్తించండి)

అ) బంతి ఆ) పక్కి సి) వరుస

31. <u>గొబ</u>లో సింహాలు నివశిస్తాయి. (గీతగీసిన పదానికి ప్రకృతి రూపం వ్రాయండి)

32. అజంతా చిత్రాల ఖ్యాతి <u>నలుదెస</u>ల విస్తరింపబడింది (గీతగీసిన పదము ఏ సమాసమో గుర్తింపుము)

33. పిల్లలను ఉత్తములుగా తీర్చి దిద్దుటలో తల్లిదండ్రుల పాత్ర మిక్కిలి అవసరం. (పై వాక్యములోని ద్వంద్వ సమాస పదాన్ని గుర్తించండి)